31వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శనివారం 06 డిసెంబర్ 2025 | పేజీలు : 8

## శబరిమల యాత్రకు జగిత్యాల నుండి ప్రత్యేక రైలు

◆మంత్రి అడ్లూరి చొరవతో ప్రత్యేక రైలు ఏర్పాటు



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 5 :** జగిత్యాల నుండి శబరిమలకు వెళ్లే అయ్యప్ప దీక్షపరులు, భక్తులకు ప్రత్యేక రైలు సౌకర్యం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ సేవాదళ్ సెక్రటరీ బాగోజి ముకేష్ ఖన్నా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతిపత్రం అందించారు. కాగా ఈ విషయమై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దక్షిణ మధ్య రైల్వే జిఎంతో మాట్లాడి నాందేడ్ నుండి వయా జగిత్యాల మీదుగా శబరిమలకు ప్రత్యేక రైలు ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో స్పందించి రైల్వే శాఖ అధికారు లు డిసెంబర్ 24, జనవరి 7 తేదిల్లో నాందేడ్ నుండి వయా జగిత్యాల మీదుగా శబరిమలకు ప్రత్యేక రైలు ఏర్పాటు చేశారు. ప్రత్యేక రైలు ఏర్పాటుకు కృషి చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ క్కు అయ్యప్ప దీక్షపరులు, భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాభివృద్ధికి ఏకగ్రీవ ఎన్నిక అభినందనీయం

◆మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,డిసెంబర్ 5 :** గ్రామాభివృద్ధికి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అభినందనీయమని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు.శుక్రవారం జగిత్యాల రూరల్ మండలంలోని చర్లపల్లి గ్రామంలో సర్పంచ్గా మేడిపల్లి వనిత ఆనంద్ రెడ్డి, ఉప సర్పంచిగా దుమాల సుమన్,వార్డు సభ్యులుగా ఇమ్మడి విజయ్, బాలుసాని విజయ, బాలుసాని స్వరూప,కోల రాజిరెడ్డి,బొమ్మెన రాజేందర్ను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం గ్రామ నూతన పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు మాజీ మంత్రి జీవన్రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించగా, నూతన పాలకవర్గాన్ని మాజీ మంత్రి జీవన్రెడ్డి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జీవన్రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి గ్రామస్తులు తీసుకున్న నిర్ణయం అభినందనీయమని, చర్లపల్లి గ్రామ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

◆శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 5 :** ప్రజాస్వామ్య వ్యవస్థను బలపరిచే ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణంలో సాగేందుకు పోలీస్ శాఖ పరంగా కావలసిన భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం, మెట్ పల్లి, మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించి భద్రత పరంగా చేయాల్సిన ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రల దగ్గర ప్రహరీ గోడ, కరెంట్, వాటర్ మొదలైన ముందస్తు అవసరాలు అక్కడ ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మొదటి విడత సర్పంచ్ ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందన్నారు. మొదటి విడతకు సంబంధించిన 122 గ్రామాలు,1172 వార్డ్ లలోఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని దీనికి సంబంధించి మొత్తం 1172 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద బిఎన్ఎస్ఎస్ 163 ఆక్ట్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని, ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని



హెచ్చరించారు. ప్రజలంతా ఎలక్షన్ సమయంలో పోలీసు వారికి సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి, కోరుట్ల సి.ఐ లు అనిల్ కుమార్, సురేష్, ఎస్ఐలు అనిల్ కిరణ్ కుమార్, శ్రీధర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## గ్లోబల్ సమ్మిట్‌కు వస్తా...

◆హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు ఆహ్వానించేందుకు స్వయంగా వెళ్లిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్



**చురకలు విలేఖరి,ధర్మపురి, డిసెంబర్, 05 :** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2025'కు తప్పకుండా హాజరవుతానని హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు హామీ ఇచ్చారు. ఈనెల 8, 9 తేదీల్లో తెలంగాణలో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ కు రావాలని ఆహ్వానించేందుకు శుక్రవారం స్వయంగా రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..హిమాచల్ ప్రదేశ్‌కు వెళ్లారు.ఈమేరకు సీఎం సుఖ్వీందర్‌ను కలిసి ఈ సమ్మిట్‌కు హాజరవ్వాలని ఆహ్వానించారు.అనంతరం

2లో

## అంగన్వాడీల్లో విద్యతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

◆శుక్రవారం సభలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్, డిసెంబర్ 05 :** అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య బోధించడంతో పాటు పిల్లల ఆరోగ్యం, పోషణపై అంగన్వాడీ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారిస్తారని, అందువల్ల అంగన్వాడిలో పిల్లలను చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అలుగునూర్ లోని కాకతీయ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన శుక్రవారం సభకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటపాటలతో కూడిన అంగన్వాడీ విద్య పిల్లల భవిష్యత్తుకు ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. అంగన్వాడీల్లో పిల్లల బరువులు, ఎత్తు కొలుస్తూ వారు పరిపూర్ణ ఆరోగ్యంగా ఉండేలా చూస్తారని అన్నారు. పోషకాహారంతో పాటు ఆలనా పాలన చూసే అంగన్వాడి కేంద్రాలలో పిల్లలను చేర్పించాలని సూచించారు.ప్రభుత్వ దవాఖానాలు,ఆరోగ్య కేంద్రాల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంటాయని,బీపీ,షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఈ కేంద్రాల నుంచి ఉచితంగా మందులు స్వీకరించాలని సూచించారు.

2లో

## ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ అదనపు కలెక్టర్,ఇన్ చార్జ్ విద్యాశాఖ అధికారి



**చురకలు విలేఖరి, హన్మకొండ, డిసెంబర్ 05 :** హన్మకొండ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇన్ చార్జ్ విద్యాశాఖ అధికారి ఏసీబీ అధికారులకు చిక్కాడు. రూ.60వేలు తీసుకుంటుండగా కలెక్టరేట్ లో ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. విద్యాశాఖ సంబంధించి వ్యవహారంలో డబ్బులు డిమాండ్ చేసినట్లు సమాచారం. జూనియర్ అసిస్టెంట్ ద్వారా డబ్బులు తీసుకుంటున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఏసీబీ అధికారులు హన్మకొండ కలెక్టరేట్ లో విచారణ జరుపుతున్నారు.

## లంచం డిమాండ్ చేసి ఏసీబీ అధికారులకు చిక్కిన పంచాయితీ కార్యదర్శి



**చురకలు విలేఖరి,మంచిర్యాల, డిసెంబర్ 05 :** లంచం డిమాండ్ చేసిన ఓ అధికారి ఏసీబీ వలలో చిక్కాడు.మంచిర్యాల జిల్లా కన్నెపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి గొల్లపల్లి రాజ్ కుమార్ ఇందిరమ్మ ఇల్లు బిల్లు ఇప్పించేందుకు రూ. 10 వేలు డిమాండ్ చేశాడు. అంత ఇవ్వలేనని రూ.5 వేలు ఇస్తానని చెప్పిన లబ్ధిదారుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో బెల్లంపల్లి కాంటా చౌరస్తా వద్ద ఏసీబీ అధికారులు వల పన్ని పట్టుకున్నారు.ఎవరైనా అధికారులు లంచం కోసం డిమాండ్ చేస్తే తమను సంప్రదించాలని ఏసీబీ డీఎస్పీ మధు వెల్లడించారు.

## అంగన్వాడీల్లో విద్యతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

**మొదటి పేజీ తరువాయి...**ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలు 4 ఏ. ఎన్. సి పరీక్షలు చేయించుకోవాలని, ఎంతో ఖరీదైన టీఫా వంటి స్కానింగ్ సౌకర్యం కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య పరీక్షలు, ప్రసవాలు చేయించుకోవడం ద్వారా డబ్బు ఆదాతో పాటు ఆరోగ్యం బాగుంటుందని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, మెప్మా పీడీ స్వరూపారాణి, సిడిపిఓ శ్రీలత, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, డిహెచ్ఈడబ్ల్యూ కోఆర్డినేటర్ శ్రీలత, సఖి కేంద్రం అడ్మిన్ లక్ష్మి, మెప్మా డీఎంసీ శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ సమ్మిట్‌కు వస్తా...



తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఇరువురు చర్చించారు. తెలంగాణ డెవలప్‌మెంట్ అద్భుతమని ఈ సందర్భంగా హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ కితాబిచ్చారు. ప్రపంచ దేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించడం, రాష్ట్ర బ్రాండ్‌ను అంతర్జాతీయ స్థాయిలో ప్రమోట్ చేయడంలో భాగంగా ఈ సమ్మిట్ ను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. దీనికి సంబంధించిన పనులు కూడా చకచకా పూర్తవుతున్నాయి. తెలంగాణ రైజింగ్-2047 దార్శనిక పత్రాన్ని ఈ సమ్మిట్ లో ఆవిష్కరించనున్నారు. ఈ సదస్సుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోని దాదాపు 3 వేల మంది ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు, టెక్నాలజీ నిపుణులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, దౌత్యవేత్తలు హాజరుకానున్నారు. ఇదిలా ఉండగా ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోడీతో పాటు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ,ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేలను కూడా సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఆహ్వానించారు. సదస్సులో భాగంగా క్రీడా నగర ప్రాజెక్టులు, సినీ స్టూడియోలు, పర్యాటక భాగస్వామ్యాలు వంటి వివిధ రంగాల్లో అవగాహన ఒప్పందాలు కూడా కుదిరే అవకాశం ఉంది. తెలంగాణ ప్రభుత్వం ఈ సమ్మిట్‌ను దావోస్ సదస్సు తరహాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికలకు కీలక వేదికగా ఇది మారనుంది.

# కొత్త పుంతలు తొక్కుతున్న ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారం కొత్త పుంతలు తొక్కుతోంది. గతంలో ఇంటి గోడలపై,వివిధ కూడళ్ల,కల్వర్టు ల వద్ద రాతలు విపరీతంగా కనిపించేవి. ఫలానా పార్టీ అభ్యర్థికి జిందాబాద్ ఫలానా నాయకత్వం వర్థిల్లాలంటూ ఆకట్టుకునే నినాదాలతో ఇంటిపహార లేక గడపగడపకు వెళ్లి కరపత్రాలు అందించేవారు. చేతి రాతలు ఎప్పుడో కనుమరుగయ్యాయి.సాంకేతికత మారింది. మైకుల స్థానంలో చరవానుల సందేశాలు క్షణాల్లో ఓటర్లకు చేరుతున్నాయి. ప్రచారపర్వం అంతా అంతర్జాలంలో విహరిస్తుంది. ఇందుకు తగ్గట్టుగా సర్పంచ్ అభ్యర్థులు ప్రత్యేకంగా సిబ్బందిని నియమించుకుని సామాజిక మాధ్యమము ను విస్తృతం చేస్తున్నారు. అన్ని గ్రామాలలో, బృందాలు ఏర్పాటు చేసి క్షణాల్లో వార్తలను తమ నాయకుడికి అనుగుణంగా తయారు చేసి వ్యాప్తి చేస్తున్నారు 2000-.2018 మధ్యకాలంలో ఫ్లెక్సీలు ఏర్పాటు మొదలైంది. రాజకీయ పార్టీలు అందమైన చిత్రాలతో ముద్రించి పోటాపోటీ గా ఏర్పాటు చేసేవారు.మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అంతర్జాలం సేవలతో వాట్సాప్ ,ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ ప్రచారమాధ్యమాలను వేదికగా చేసి ప్రచారం చేస్తున్నారు. పోటీలోని అభ్యర్థి సందేశాలను నేరుగా ఓటర్ల కు పంపించేవారు. ముందుగా రికార్డు చేసిన మాటలు ,హామీలు చరవానులలో వినిపించేవి. గత ఎన్నికల నుంచి ప్రచారంలో త్రీ డీ సాంకేతికతను వినియోగించుకుని తెరపైన అగ్రనేతలు మాట్లాడే దృశ్యాలను చూపిస్తున్నారు.ఓటర్లలో ఈ సారి అవగాహన పెరిగింది.అభ్యర్థులకు కొన్ని చిత్ర,వి చిత్ర సంఘటన ఎదురవుతున్నాయి. అభ్యర్థులు గతంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అని నిలదీతలు సామాజిక మాధ్యమాలు ద్వారా పెరుగుతున్నాయి. వీటి ద్వారా ఆయా పార్టీల నాయకులను నిలదీస్తున్నారు. కొన్ని చోట్ల అభ్యర్థులకు సమస్యలను నేరుగా చూపించి పరిష్కారం అడుగుతున్నారు. ఈసారి గెలిపించండి తప్పని సరి పని పూర్తి చేస్తామని అభ్యర్థులు కూడా హామీ ఇచ్చి బయటపడుతున్నారు.గతంలో డబ్బులు అడిగే వారు కాదు. ఆ తర్వాత ఎలాగైనా గెలవాలని ఆకాంక్షలు అభ్యర్థులే డబ్బులు పంపడం జరుగుతుంది .గతంలో వాహనం డీజిల్ ఖర్చు తక్కువగా ఉండేది. ప్రస్తుతం వాహనాల సంఖ్య భారీగా కనిపించాలనే పట్టుదలతో అనేక వాహనాలు కిరాయికి తీసుకుని ప్రచారం చేస్తున్నారు .డీజిల్, పెట్రోల్ ధర ఖర్చుతో తడిసి ముద్దవుతుంది. ఎన్నికల ఖర్చు ఒక్కో అభ్యర్థికి నిర్దేశించిన దాని కన్నా అనధికారికంగా రూపాయలు లక్షల్లో ఖర్చవుతుంది. అన్ని పార్టీల అభ్యర్థులు సామాజిక మాధ్యమ నిర్వహణకు ప్రత్యేకంగా సిబ్బందినీ నియమించి జీతాలు చెల్లిస్తూ వాట్సఅప్ గ్రూపుల్లో, ఫేస్ బుక్ లో వ్యాప్తి చేస్తున్నారు. దీని ప్రభావంతో ఈ విధానాన్ని అన్ని పార్టీలను నూతన కొనసాగిస్తున్నరు. తొలి ఎన్నికలలో ఉమ్మడి రాష్ట్రంలో 1952- 62 మధ్యకాలంలో మొదటి సార్వత్రిక ఎన్నికలు నిర్వహించారు.ప్రచారము మామూలుగా సాగేది.పోటీలో వున్న వారే ప్రచార పత్రం లు రూపెందించే వారు.కార్బన్ పేపర్లను వాడేవారు.1983- 94 సమయంలో రాష్ట్రంలో రాజకీయ చైతన్యానికి నాందిపడింది .1983 నుంచి అని చెప్పవచ్చు ప్రముఖ సినీ నటుడు నందమూరి తారక రామారావు తొలిసారిగా జనం మధ్యకు రావడంతో ప్రజలు రాజకీయ ఆసక్తి పెరిగింది గ్రామ గ్రామాన మైకులు బ్యానర్లతో ప్రచారానికి నాంది పలికారు .అభ్యర్థులు మైకులు,బ్యానర్లు తో ప్రచారం రోడ్ షో నిర్వహించేవారు.ఈ సారి మాత్రం ప్రతీ ఇంటికి ఆయా పార్టీల ప్రతినిధులు వచ్చి ఓటు అడిగే అవకాశం ఉంది. మహిళలు బొట్టు పెట్టి ప్రచారం చేస్తున్నారు.నామినేషన్ గడువు పూర్తి అయ్యాక రాష్ట్రం లో ఆయా సర్పంచ్ ల వార్డ్ మెంబర్స్ ప్రచారం హోరెత్తనుంది.

**-కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా**
**-తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు**

# మహా మేధావి మన డా: బి ఆర్ అంబేద్కర్




(06 డిసెంబర్ "డా: బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి" సందర్భముగా) స్వతంత్ర భారత చరిత్రలో డా: బి. ఆర్. అంబేద్కర్ అధ్యాయం సువర్ణాక్షరాలతో లిఖించబడి సుస్థిర స్థానాన్ని ఆక్రమించింది. ఆయన జననం, నిర్యాణం మరువలేనివి. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 14 ఏప్రిల్ 1891 రోజు జన్మిస్తే, 06 డిసెంబర్ 1956 రోజు తుది శ్వాస విడిచారు. 1928లో సాధారణంగా ప్రారంభమైన డా: భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ జయంతిని నేడు దేశ విదేశీ స్థాయిలో "భామ్ జయంతి" లేదా "సమానత్వ దినం" పేరుతో కూడా భారీ స్థాయిలో నిర్వహించడం సముచితంగా ఉన్నది. బలహీన వర్గాలకు చెందిన అంబేద్కర్ తన జీవితకాలంలో ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదిగి ప్రపంచ మానవాళికి ఆదర్శంగా నిలిచారు.

**డాక్టర్: బి ఆర్ అంబేద్కర్ బాల్యం, విద్యాభ్యాసం:**

14 ఏప్రిల్ 1891 రోజున మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇండోర్ సమీప మోహ్ గ్రామంలోని దళిత కుటుంబంలో జన్మించిన అంబేద్కర్ స్వతంత్ర భారత చరిత్రలో చెరగని సంతకం చేసే స్థాయికి ఎదిగారు. చిన్నతనం నుంచే పాఠశాలలో కుల వివక్ష ఎదుర్కొంటూనే అత్యంత చురుకైన విద్యార్థిగా ఎదుగుతూ, ముంబాయి ఎల్ఫిన్‌స్టన్ కాలేజీలో చదివి, అమెరికన్ కొలంబియా విశ్వవిద్యాలయం, యూకె లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్‌లో రెండు డాక్టరేట్లు పొందిన తొలి దళిత భారతీయుడిగా కీర్తి గడించారు.

భారత రాజ్యాంగ పితామహుడు:

భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్‌గా అందించిన విశిష్ట సేవలతో పాటు జూరిస్టుగా, రచయితగా, రాజకీయ నాయకుడిగా, ఎకానమిస్ట్‌గా, సామాజిక కార్యకర్తగా, ముంబాయి లా కళాశాల ప్రిన్సిపల్‌గా, ప్రొఫెసర్‌గా డా: భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ చేసిన కృషి అనన్యసామాన్యం, అభినందనీయం. స్వతంత్ర భారత తొలి కెబినెట్‌లో న్యాయ శాఖమంత్రిగా తన ముద్రను పరిచయం చేసిన అంబేద్కర్ సామాజిక సేవకుడిగా కుల వివక్ష, అంటరానితనం, దళిత అణగారిన వర్గాల మహిళలకు విద్య ద్వారా సాధికారత సాధన, సామాజిక సమానత్వ సాధన, మానవ హక్కుల పరిరక్షణ లాంటి పలు ఉద్యమాలను ముందుండి నడిపారు. 29 ఆగష్టు 1947న భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్‌గా నియమింపబడిన అంబేద్కర్ రాజ్యాంగ రచన పూర్తి చేసి 26 నవంబర్ 1949న నాటి రాజ్యాంగ అసెంబ్లీ అంగీకారం తెలపడం, అది 26 జనవరి 1950 నుంచి అమలులోకి రావడం మనకు తెలుసు. 05 డిసెంబర్ 1956 రోజు నిర్యాణం చెంది భారతీయుల్ని కన్నీటి ధారలకు కారణం అయ్యారు. 1990లో మరణానంతరం భారత రత్న పురస్కారం పొందిన అంబేద్కర్ మేధో సంపత్తి అపారం.

**అసాధారణ సామాజిక కార్యకర్త అంబేద్కర్:**

భీమ్ వర్ధంతి గడియల్లో అంబేద్కర్ చేసిన సామాజిక విలక్షణ కృషికి ప్రతిరూపంగా సామాజిక సమన్యాయం, పౌర స్వేచ్ఛ పరిరక్షణ, సోదరభావం, మానవ హక్కుల సంరక్షణ లాంటి అంశాలను సుసాధ్యం చేయడానికి తన జీవితాన్ని అంకితం చేసి "బాబా సాహెబ్" అంటూ గౌరవంగా పిలువబడ్డారు బ్రాహ్మణ సమాజానికి వ్యతిరేకంగా సమానత్వ సాధనలో భాగంగా బడుగు బలహీన వర్గాలను ఏకం చేయడానికి "బహిష్కృత్ హితకరిని సభ" అనే కులరహిత సమాజ స్థాపన ఉద్యమానికి నాయకత్వం వహించారు. దేవాలయాల్లో ప్రవేశాల నిషేధాలు, పూజారుల ప్రవర్తనకు వ్యతిరేకంగా గళం విప్పడం, కుల వ్యవస్థను ఎదిరిస్తూ మానవ హక్కుల స్థాపనకు ఎనలేని కృషి చేశారు. మేధావిగా పలు గ్రంథాలను రచించిన అంబేద్కర్ చొరవతో పని గంటలను 12 నుంచి 8 గంటలకు కుదించడం, ఆర్‌బిఐ స్థాపనకు కూడా పునాదులు వేయగలిగారు.

అంబేద్కర్ రచించిన ఆత్మకథను తన పూర్వ సంస్థ కొలంబియా విశ్వవిద్యాలయం పాఠ్యాంశంగా కూడా తీసుకోవడం తన స్థాయిని రుజువు చేస్తున్నది. ప్రఖ్యాత లండన్ మ్యూజియంలో కార్ల్ మార్క్స్ విగ్రహ సమీపాన అంబేద్కర్ విగ్రహం కూడా ఏర్పాటు చేయడం ఆయన చేసిన అపార కృషికి తార్కాణం. కుల వివక్ష కోరలు చాచిన కాలంలో క్షణ క్షణం వివక్షను ఎదుర్కొంటూనే, చదువుపై ఏకాగ్రత పెట్టి ఆర్థికశాస్త్రంలో అత్యున్నత స్థాయి విద్యను అర్జించి అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిని గడించిన అంబేద్కర్ జీవితం ప్రపంచ యువతకు నిత్యం దారి దీపంగా నిలుస్తున్నది, పేద యువతకు ప్రేరణను నింపుతున్నది.

**-డాక్టర్: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక

**చురకలు విలేకరి, రాయికల్, డిసెంబర్ 4 :** సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక అని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్ అన్నారు. గురువారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ నిర్ధారణ శిబిరం, కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే రాయికల్ ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 157 మందికి కంటి పరీక్షలు చేయగా 34మందిని ఆపరేషన్ కోసం గుర్తించి రేకుర్తి కంటి హాస్పిటల్ కు వైద్యతో సహా తరలి




వెళ్లారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.లయన్స్ క్లబ్ సుమారు 2943 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొడ్గం అంజిరెడ్డి,కోశాధికారి బెక్కం తిరుపతి,డయాబెటిక్ కోఆర్డినేటర్ బత్తిని భూమయ్య,డీసీలు మ్యాకల రమేష్,కాటి పెల్లి రామ్ రెడ్డి,లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,కొమ్ముల ఆదిరెడ్డి,దాసరి గంగాధర్, కట్కం కళ్యాణ్,గంట్యాల ప్రవీణ్,కనపర్తి శ్రీనివాస్, గ్రామీణ వైద్యులు మండలోజు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో ఎన్నికల విధులను నిర్వహించాలి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 4 :** ఎన్నికల విధులు కేటాయించిన నోడల్ అధికారులు పూర్తి అవగాహనతో,సమన్వయంతో పని చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రమేష్ లు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు జి. రమేష్ జిల్లా నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఆయా విభాగాలకు చెందిన నోడల్ అధికారులకు తగు సూచనలు చేస్తూ, సమన్వయంతో విధుల నిర్వహణ మరియు చేపట్టాల్సిన బాధ్యతాయుత పనులను తెలిపారు. జిల్లా నోడల్ అధికారులు ఎన్నికల విధులను పారదర్శకంగా,జవాబు దారితనంతో మరియు అంకితభావంతో పనిచేయాలన్నారు.మొదటి విడత ఎన్నికలు జరిగే 7మండలాల ఎంపిడివో లకు ఎన్నికల పట్ల బాధ్యతా యుతంగా



ఉండాలని, పోలింగ్ కేంద్రాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిసివో రఘువరన్, జిల్లా నోడల్ అధికారులు, ఎంపిడివోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దత్త జయంతి

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

గోదావరి తీరస్త ప్రాచీన పుణ్య క్షేత్రమైన ధర్మపురి క్షేత్రంలో గురు వారం దత్తాత్రేయ జయంతి వేడుకలు వైభవంగా, నయనానందంగా జరిగాయి. ప్రాచీన ఆర్ష విద్యా ప్రచార కేంద్రంగా, వేద సంస్కృతికి నిలయంగా అనాదిగా వినుతికెక్కిన, గోదావరి తీరంలో వెలసిన శ్రీ దత్తాత్రేయ దేవాలయంలో మార్గశిర పౌర్ణమి గురువారం పవిత్ర దినాన దత్తాత్రేయ జన్మతిథి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. త్రిమూర్తుల స్వరూపుడు, త్రిముఖ దేవుడు అయిన దత్తాత్రేయ దివ్యమంగళ పాలరాతి దర్శనామూర్తి గల ఈ దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. దత్తాత్రేయ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా, దత్త జయంతి వేడుకల్లో భాగంగా వంశపారంపర్య అర్చకులు ద్యారం గిరీష్, నిరంజన్, గురు ప్రసాద్, ప్రదీప్,గణేష్, అశ్విన్, ఆత్రేయ, కశోజ్జల శేఖర్ శర్మ, బాలకృష్ణ శర్మ ఆధ్వర్యంలో స్థానిక వేద విధులు తాడూరు బలరామ శర్మ, సంగన భట్ల దిలీప్ శర్మ, పనతుల వెంకటరమణ శర్మ ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం పంచోపనిషత్ నమక చమక రుగ్వేద పవమాన సూక్త



ఉపనిషత్ వేదోచ్చరణల మధ్య మహన్యాస పూర్వక రుద్రాభిషేక పూజలు సాయంత్రం 5 గంటల నుండి దివ్యదర్శనం, మహిళలచే గురు చరిత్ర పారాయణం,రాత్రి 7 గంటలకు తొట్టి ఉత్సవం, 9 గంటలకు వేద పండితులచే వేద ఘోష, మహామంత్ర పుష్పం, తీర్థప్రసాద వితరణం, మహాదాశీర్వచనం, 10 గంటలకు సుప్రసిద్ధ పండితులు కోరిడే విశ్వనాథ్ శర్మ గురుచరిత్ర, పురాణ కాలక్షేపం అనంతరం సంగీత విభావరి కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయంలో భక్తులు రాత్రంతా భగవన్నామ స్మరణతో జాగరణ చేశారు.

ఉదయాత్పూర్వం నుండి గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించిన భక్తజనం తీరాననే ఉన్న దత్త ఆలయంలో దైవ దర్శనాలు చేసుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ లో దత్తాత్రేయ హవన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

**రామలింగేశ్వరాలయంలో..**

లక్ష్మీనర్సింహస్వామి దేవస్థాన పరిధిలోని రామలింగేశ్వరాలయంలో దివంగత రొట్టె బాలకిష్టయ్య-భాగ్యలక్ష్మి మరియు శ్రీనివాస్-సరిత కుటుంబీకులచే ప్రతిష్ఠిత దత్త మందిరంలో గురు వారం నవరాత్రి వేడుకల ముగింపు, దత్త జయంతి కార్యక్రమాలను పాలేపు ప్రవీణ్ శర్మ, దేవళ్ల విశ్వనాథ శర్మ ఘనంగా నిర్వహించారు.

**క్షేత్రంలో భక్తజన సందోహం**

ధర్మపురి క్షేత్రం గురు వారం భక్తజన సందోహంతో కళకళ లాడింది. అత్రి, అనసూయలకు త్రిమూర్తుల అంశతో ఆరుచేతులు, మూడు తలలు-నడిమి విష్ణువు-కుడిది శివుడు, ఎడమది బ్రహ్మ శిరములతో గొప్ప సన్యాసైన దత్తత్రేయుడు మార్గశిర శుక్ల చతుర్దశి కృత్తిక నక్షత్రంలో జన్మించడం జరిగింది. గురు వారం పౌర్ణమి కలిసి వచ్చిన వేళ, దూరప్రాంత భక్తులు స్థానికులు గోదావరిలో మంగళస్నానాలు ఆచారించి, దైవదర్శనాలు చేసుకున్నారు.



## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జగిత్యాల డీఎస్పీ



**చురకలు విలేకరి, ఎండపల్లి, డిసెంబర్ 4 :** ధర్మపురి నియోజకవర్గంలో జరుగుతున్న మూడో విడత స్థానిక ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయి. జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ గురువారం ఎండపల్లి మండలంలోని ఎండపల్లి నామినేషన్ సెంటర్, రాజారంపల్లి పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. నామినేషన్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, పోలీసు సిబ్బంది విధులను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు నెలకొనకుండా ముందస్తు చర్యల భాగంగా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ రఘుచందర్ తెలిపారు. ఈ సందర్శనలో ధర్మపురి సీఐ నరసింహారెడ్డి, వెల్లటూర్ ఎస్సై పి. ఉదయ్ కుమార్, ధర్మపురి ఎస్సై రవీందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## కళాశాలలో మత ప్రచారం నిర్వహించవద్దు



**చురకలు విలేకరి, కోరుట్ల, డిసెంబర్ 4 :** కోరుట్ల వెటర్నరీ కళాశాలలో మత ప్రచారం నిర్వహించవద్దని కోరుతూ గురువారం భజరంగ్ దళ్, విజేపి నాయకులు కళాశాల డీన్ శ్రీనివాస్కు వినతిపత్రం అందించారు. గురువారం వారు మాట్లాడుతూ వెటర్నరీ కళాశాల క్యాంపస్లో క్రిస్మస్ వేడుకల నిర్వహణ, అన్యామత ప్రచారం చేయడం నిర్వహించడం సరికాదన్నారు. కళాశాలలో ఏవరైనా మత ప్రచారాలు నిర్వహిస్తే ముట్టడి కార్యక్రమాలు చేపడుతామన్నారు. క్రిస్మస్ వేడుకల పేరిట అన్యామత ప్రచారం చేస్తున్నారని, కళాశాలల్లో సాదాసీదాగా వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్ నాయకుడు రోహిత్, మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్, నాయకులు కళ్యాణ్, రాజు, విఘ్నేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంసిసి,కంట్రోల్ రూం కేంద్రం పరిశీలన



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,డిసెంబర్ 4 :** జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన ఎంసిఎంసి, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ రూం, ఎంసిసి కంట్రోల్ రూం కేంద్రాన్ని గురువారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఫిర్యాదులకు తక్షణ ప్రతిస్పందన అవసరమని, ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛగా,నిష్పాక్షికంగా మరియు శాంతియుతంగా జరిగేలా మోడల్. ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేయాలని తెలిపారు. ఫిర్యాదు రిజిస్టర్లు, డాక్యుమెంటేషన్ మరియు రియల్-టైమ్ మానిటరింగ్ సిస్టమ్లలను సమీక్షించారు.వాటి పనితీరు,సత్వర ఫిర్యాదుల పరిష్కారంపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎంసిసి,కంట్రోల్ రూమ్,ఎంసిఎంసి సభ్యులు కంట్రోల్ రూమ్ ద్వారా అందిన అన్ని ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకుంటున్నామని,అవసరమైన చర్యల కోసం అప్రమత్తం చేస్తున్నామని వివరించారు.ఈ పరిశీలనలో డిపివో రఘువరన్, ఎంసిఎంసి నోడల్ అధికారి పి.నరేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెన్నంపల్లిలో చిరంజీవి నామినేషన్ హడావిడి

**-చిరంజీవికి మద్దతునిచ్చిన బిఆర్ఎస్**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, డిసెంబర్ 5 :** సైదాపూర్ మండలం వెన్నంపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ బలపర్చిన అభ్యర్థిగా మొలుగూరి చిరంజీవి శుక్రవారం నామినేషన్ దాఖలు చేసారు. చిరంజీవికి బి ఆర్ ఎస్ పార్టీ మద్దతు ప్రకటించింది. మాజీ ఎంపిపి సారాబుడ్ల ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బిడి రవీందర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు. వెన్నంపల్లిలో పది వార్డులు ఉండగా 851మంది పురుషులు,900 మంది మహిళా ఓటర్లు ఉన్నారు.సర్పంచ్ స్థానం ఎస్సి జనరల్ అయింది. గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉంది.గ్రామానికి చెందిన మండల, జిల్లా స్థాయి నేతలు సరాబుడ్ల ప్రభాకర్ రెడ్డి,మాజీ జెడ్పి వైస్ చైర్మన్ పేరాల గోపాల రావు,సింగిల్ విండో అధ్యక్షుడు బిల్లా వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్ అబ్బిడి రవీందర్ రెడ్డి తదితరులు ఏకగ్రీవంగా చిరంజీవి అభ్యర్థిత్వాన్ని ఆమోదించారు. కాగా చిరంజీవి మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ను కలిసి అయన ఆశీస్సులు తీసుకున్నారు. నామినేషన్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ కార్యకర్తలు హాజరయ్యారు. చిరంజీవి గ్రామా శాఖా అధ్యక్షుడు పైడిపల్లి అరవింద్ కుమార్, కంది కోమల్ రెడ్డి, సరాబుడ్ల భగవాన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నాయకులు మొలుగూరి రవీందర్, ఇజ్జగిరి వెంకటయ్య, మొలుగూరి ఐలయ్య, డప్పు హరీష్, కొయ్యడ నాగరాజు, స్వామి, రాజు, డప్పు కుమార్, కొంకటి సునీల్ తదితరులు హాజరయ్యారు.

**ప్రజలు మద్దతు ఇవ్వాలి : చిరంజీవి**

బి ఆర్ ఎస్ మద్దతుతో గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో సర్పంచ్ గా నిలిచిన తనకు ప్రజలు మద్దతునిచ్చి ఆశీర్వదించాలని చిరంజీవి కోరారు. తాను గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఇప్పటికే కోతుల బెడద నివారణకు చర్యలు తీసుకున్నానని తెలిపారు.

## ఎల్లారెడ్డిపేటలో బావ బామ్మర్దుల పోటీ

# వెంకటాపూర్లో అత్తా కోడళ్ల పోటీ









**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 05 :** ఈనెల 17వ తేదీన మూడో విడత సర్పంచ్ వార్డు మెంబరు పదవులకు జరిగే ఎన్నికల్లోఎస్సీ జనరల్ కు కేటాయించిన ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి బావ బామ్మర్దులు పోటీ పడుతుండగా వెంకటాపూర్ గ్రామపంచాయతీని బీసీ మహిళలకు కేటాయించిన రిజర్వు స్థానం నుండి సర్పంచి పదవికి అత్తా కోడళ్ళు పోటీ పడి నామినేషన్లు వేశారు.ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు (బామ్మర్ది), బిఆర్ఎస్ పార్టీ నుండి ఏఎంసీ మాజీ డైరెక్టర్ ఎలగందుల నర్సింలు (బావ) సర్పంచ్ పదవికి చివరి రోజైనా శుక్రవారం నామినేషన్లు వేయగా బిజెపి పార్టీ తరఫున అంతేర్పుల తిరుపతి, సర్పంచ్ పదవులకు జి జితేందర్,ఎడ్ల రాజ్ కుమార్,ఈసరి కిరణ్,శనిగరం బాలరాజు,లింగాల సన్నీ ఎరుపుల శ్రీనివాస్,రామ్ దాస్,కొర్రి రమేష్ కొర్రి ప్రమోద్ అంతేర్పుల కనకరాజు నామినేషన్లు వేశారు.మేజర్ గ్రామ పంచాయతీలోని 14 వార్డులకు కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారము కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీలు బలపరిచిన అభ్యర్థులు వార్డు సభ్యులుగా పోటా పొటిగా నామినేషన్లు వేశారు. మహిళా జనరల్‌కు కేటాయించిన వెంకటాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచులుగా అత్త మామిళ్ళ నరసవ్వ విఆర్ ఎస్ పార్టీ నుండి కోడలు మామిళ్ల అంజలి ఇండిపెండెంట్గా కాంగ్రెస్ పార్టీ నుంచి రుద్రుజు వీనీల, బిజెపి పార్టీ నుండి మేడిశెట్టి పద్మ నామినేషన్లు వేశారు.మండల వ్యాప్తంగా నామినేషన్ల పర్వం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగాయని తహసిల్దార్ సుజాత ఎంపీడీవో సత్తయ్య ఎస్సై రాహుల్ రెడ్డి లు తెలిపారు.

# ఎస్ ఈ సీ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

**-పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలి**

**ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**-ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 05 :** రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ ఈ సీ) నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రిసైడింగ్ ఆఫీసర్లకు ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్,ముస్తాబాద్‌లోని రైతు వేదికలో శుక్రవారం ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హాజరై ఎన్నికల నిర్వహణ, వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. పీపీటీ ప్రదర్శన ఇచ్చి ప్రతి అంశంపై వివరించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఎస్ ఈ సీ ఆదేశాల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు.పోలింగ్ కేంద్రంలో విద్యుత్ సరఫరా,నీటి వసతి తదితర సదుపాయాలు తనిఖీ చేయాలని, సంబంధిత ఎంపీడీఓలు, అధికారులతో ఆ సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇంక ఇతర సామగ్రి సరిచూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు.అనంతరం లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేశారు.

**నామినేషన్ కేంద్రంలో పరిశీలన**

ముస్తాబాద్‌లోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పరిశీలించారు.హెల్ప్ డెస్క్,నామినేషన్లు పరిశీలించి,అధికారులతో మాట్లాడారు. శిక్షణలో మండల ప్రత్యేక అధికారులు అఫ్జల్ బేగం, రాఘవేందర్, క్రాంతి, తహసీల్దార్లు సుజాత, రామచందర్, ఎంపీడీఓలు సత్తయ్య, లచ్చాలు, ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వొత్తులతో నివాళి

**-ఆత్మహత్యలు చేసుకోవద్దు**

**-సాయి ఈశ్వర చారికి ఘన నివాళి**



**చురకలు ప్రతినిధి,పెద్దపల్లి ,డిసెంబర్ 5 :** కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్లు వర్తింపజేయకపోవడం పై నిరసిస్తూ ఆత్మహత్యకు పాల్పడ్డ సాయి ఈశ్వర చారి మృతి పట్ల పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. సాయి ఈశ్వర చారి వార్త తెలియగానే పెద్దపల్లి పట్టణంలోని బీసీ సంఘాలు మరియు కుల సంఘాలు విశ్వబ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు భావోద్వేగానికి లోనై ఈశ్వరచారి మృతి తో ఆత్మహత్యలు ఆగిపోవాలని ఇలాంటి ఆత్మ త్యాగాలు ఆగిపోవాలని పలువురు వక్తలు కోరారు.కొవ్వొత్తుల నివాళి కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పూర్ణచారి కట్టరాజనందం దేవరకొండ రాజు బీసీ సంఘాల ప్రతినిధులు గన్నెబోయిన స్వామియాదవ్ వస్తాం శ్రీనివాస్ డాక్టర్ భాస్కర్ యాదవ్ భీమోదు సురేందర్ తాజా మాజీ కౌన్సిలర్ బూతగడ్డ సంపత్ బొడ్డుపల్లి శ్రీనివాస్ విశ్వబ్రాహ్మణ వృత్తి పనివాళ్ల సంఘం అధ్యక్షుడు తాళ్ల శ్రీనివాస్ బొడ్డుపల్లి రామ్మూర్తి బొడ్డుపల్లి జగదీష్ జాషువా పలువురు బీసీ సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్‌ను కలిసిన ఆర్.జి-త్రీ , జి.ఎం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 5 :** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝని వారి కార్యాలయం నందు శుక్రవారం రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈనెల 19న రామగుండం-3 ఏరియాలోని ఓసిపి-1 ఉపరితల గనికి సంబంధించిన పర్యావరణ పై జరగబోయే ప్రజాభిప్రాయ సేకరణ విషయమై తెలియపరచి,చర్చించి,అట్టి కార్యమానికి సహకరించాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ కమిషనర్‌ని కోరారు.

## బ్లాక్ డేస్ సందర్భంగా జోరుగా వాహనాలు తనిఖీలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 5 :** కమాన్‌పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ ఆధ్వర్యంలో పెద్దపల్లి మంథని ప్రధాన రహదారి కమాన్‌పూర్ భారీగా వాహనాలను తనిఖీ చేశారు. డిసెంబర్ 6 బ్లాక్ డే బాబ్రీ మసీద్ కూలగొట్టిన రోజు సందర్భంగా శాంతి భద్రత ప్రమాణాలను దృష్టిలో పెట్టుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా వాహనాలను తనిఖీ చేశారు.ఆ దారి ఉండ వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వదిలేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వాహనాలు తనిఖీ చేసినట్లు ఎస్సై కొట్టే ప్రసాద్ తెలిపారు. ఈ వాహనాల తనిఖీలు సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసు అధికారులతో కరీంనగర్ సీపీ వీడియో కాన్ఫరెన్స్

## -గ్రామ పంచాయతీ ఎన్నికలు : కరీంనగర్ సీపీ ఆధ్వర్యంలో పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ - పటిష్ట భద్రతకు ప్రత్యేక ప్రణాళిక




**చురకలు ప్రతినిధి కరీంనగర్, డిసెంబర్ 05 :** గ్రామ పంచాయతీ ఎన్నికలను నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పటిష్ట చర్యలు చేపట్టింది.శుక్రవారం కమిషనరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం,కరీంనగర్ రూరల్, హుజురాబాద్ డివిజన్‌లోని ఉన్నతాధికారులు,క్లస్టర్ ఇంచార్జిలు, రూట్ ఇంచార్జులు,గ్రామ పోలీసు అధికారులందరితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ,ఎన్నికల బందోబస్తు ప్రణాళిక అమలుపై స్టేషన్ హౌస్ అధికారులకు (SHOs)దిశానిర్దేశం చేశారు.ఎన్నికల సందర్భంగా అధికారులు చేయవలసిన మరియు చేయకూడని పనుల గురించి చిన్న హ్యాండ్‌బుక్‌లెట్‌ను తయారు చేసి అందరికీ అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ బుక్‌లెట్‌లో ఎన్నికల నియమావళి మరియు భద్రతా ప్రణాళికకు సంబంధించిన వివరాలు క్షుణ్ణంగా పొందుపరిచినట్లు సీపీ వెల్లడించారు. రూట్లు,క్లస్టర్ల విభజన మరియు సిబ్బంది మోహరింపు కమీషనరేట్ పరిధిలోని కరీంనగర్ రూరల్,హుజురాబాద్ డివిజన్లలోని 15 పోలీసు స్టేషన్ల పరిధిని పోలింగ్ కేంద్రాలకు అనుగుణంగా విభజించారు:

**రూట్ల సంఖ్య:** 104

**క్లస్టర్ల సంఖ్య:** 57

**క్లస్టర్ ఇంచార్జిలు:** 83 మంది అధికారులు

గ్రామ పోలీసు అధికారులు (VPOs): క్షేత్రస్థాయిలో అన్ని గ్రామాలు కవర్ అయ్యేలా మొత్తం 309 మందిని నియమించారు.

బందోబస్తు పర్యవేక్షణ

ఎన్నికల ప్రారంభం అయ్యేవరకు క్షేత్రస్థాయిలో మొత్తం 508 మంది పోలీసు అధికారులు నిరంతరంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. పర్యవేక్షణ బాధ్యతలను ఉన్నతాధికారులకు అప్పగించారు :

**పర్యవేక్షణ (ఏసీపీ స్థాయి):** 2 గురు ఏసీపీ స్థాయి అధికారులు

**పూర్తిస్థాయి పర్యవేక్షణ:** 4 ఇన్‌స్పెక్టర్లు

**క్షేత్రస్థాయి పర్యవేక్షణ:** 25 మంది ఇన్‌స్పెక్టర్లు మరియు స్టేషన్ల ఎస్సైలు

**రౌడీ షీటర్లపై కఠిన చర్యలు**

శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా ఉండేందుకు, కమిషనరేట్ పరిధిలోని రౌడీ షీటర్ల బైండోవర్‌లను పూర్తిగా పూర్తి చేశామని సీపీ తెలిపారు. వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు.ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని సీపీ గౌష్ ఆలం గారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ , భీంరావు , ఏసీపీ లు శ్రీనివాస్ జి , వేణుగోపాల్ , వాసాల సతీష్ లతో పాటు ఇన్స్పెక్టర్లు ఇతర అధికారులు సిబ్బందిపాల్గొన్నారు.

# నేత్రదాత కలవేని లక్ష్మి సంస్మరణ సభ

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 5 :** పెద్దపెల్లి జిల్లా కమాన్ పూర్ మండల్ ఆదర్శనగర్ లో నివసించే కలవేని లక్ష్మి(77) మరణించగా నేత్రాలను దానం చేస్తే, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని కుటుంబ సభ్యులకు కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి అవగాహన కల్పించారు. పుట్టెడు దుఃఖంలో కూడా స్పందించి అమ్మ నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులు కొడుకు కరుణాకర్, కూతురు నవ్య, అల్లుడు ఓదేలు ను అభినందించారు ,సదాశయ ఫౌండేషన్ పట్టణ అధ్యక్షులు అనంత రాములు ఆధ్వర్యంలో సంస్కరణ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి ,ముఖ్య సలహాదారు నూక రమేష్, రాజమహేందర్ రెడ్డి, కొండ సమ్మయ్య పాల్గొని, కుటుంబ సభ్యులకు అభినందన పత్రాన్ని, అందించారు,మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ తరఫున రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను శాలువాలతో సత్కరించారు. కుటుంబ సభ్యులను సదాశాయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి శుక్రవారం మృతురాలి నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సేకరించి హైదరాబాదుకు తరలించారు. ఈ కార్యక్రమంలో సానా ఉద్యోగస్తులు బంధువులు పాల్గొని నేత్రదాతకు ఘనంగా నివాళులు అర్పించారు. నేత్రదాత కుటుంబ సభ్యులకు ఎల్ వి ప్రసాద్ అభినందన పత్రం అందించారు.విషాదంలో కలవేణి



లక్ష్మి నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి గౌరవ అధ్యక్షులు- కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, కమాన్పూర్ లైన్స్ క్లబ్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్, కోశాధికారి డాక్టర్ విజయకుమార్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, సలహాదారులు లగిశెట్టి చంద్రమౌళి, మాజీ కార్పొరేటర్ మారెల్లి రాజిరెడ్డి ,పెద్దపెల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, కమాన్ పూర్ మండల అధ్యక్షులు నరసింహ చారి, అభినందించారు.

# ప్రజాసేవలో ముందుంటా

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 5 :** తాను కమాన్ పూర్ ప్రజల సేవలో ముందుంటా అని అన్నారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ తాను సుందరం ఫౌండేషన్ ద్వారా ప్రజాహిత కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.ఎవరికి అయినా ఆపద వస్తే నేనున్నాను అంటూ తమ టీం ద్వారా మృతుల కుటుంబాలకు పేదలకు బియ్యం నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని బోనాల వెంకటస్వామి పేర్కొన్నారు. నిత్యం



ప్రజల్లో ఉంటూ తాను ఈసారి సర్పంచ్ గా పోటీ చేయడం జరుగుతుందని కమాన్ పూర్ గ్రామ పంచాయతీ ప్రజలు తనను దీవిస్తే మరింత సేవ చేసే భాగ్యం కలుగుతుందని ప్రజలు తనను ఆశీర్వదించాలని వెంకటస్వామి కోరారు. కమాన్ పూర్ లో పేరుకమైన సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. క,మాన్ పూర్ గ్రామపంచాయతీలో మిగిలిపోయిన పనులు పూర్తి చేస్తానని అలాగే త్రాగునీటి సౌకర్యం, మురికి కాలువలు, అంతర్గత రహదారులు, పూర్తి చేస్తాను అని వెంకటస్వామి పేర్కొన్నారు. కమాన్ పూర్ ప్రజలు గతంలో ఎంపీటీసీగా ఆదరించాలని వారికి అందుబాటులో ఉండి తగు సేవలు చేశానని పేర్కొన్నారు. ఈసారి సర్పంచ్ గా తనను ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో బోనాల మల్లయ్య పటేల్ దండే తిరుపతి చిన్నోజు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ వేసిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సరోజన



**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 05 :** వీణవంక మండల కేంద్రంలో శుక్రవారం వీణవంక గ్రామపంచాయతీ బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా దాసారపు సరోజన తన భర్త రాజేంద్రప్రసాద్‌తో కలిసి నామినేషన్ రిటర్నింగ్ అధికారికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీల కుమారస్వామి,రాయిశెట్టి లత శ్రీనివాస్,వోరెం భానుచందర్,ఎండి యాసిన్,నీల శ్రీకాంత్,వోరెం క్రాంతి,కృష్ణ చైతన్య ,బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులున్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన యూనివర్సల్ విద్యార్థిని



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 5 :** పెద్దపల్లి ఎన్‌టిపిసి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన మూడు రోజుల బాల వైజ్ఞానిక ప్రదర్శన మరియు ఇన్‌స్పైర్ మనక్ అవార్డులలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన యూనివర్సల్ స్కూల్ విద్యార్థిని సిహెచ్. శ్రీనిత్య రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ మనక్ అవార్డులకు ఎంపికైంది.ఈ విజయానికి పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి ఇస్మాయిల్ శ్రీ నిత్యను అభినందించారు.వడ్డీ ఈవో జి.శారద మరియు డిఎస్ఓవి. హనుమంతు ఆమెకు జ్ఞాపిక మరియు సర్టిఫికెట్ అందజేశారు.సైన్స్ విద్యను ప్రోత్సహించడానికి మరియు విద్యార్థులు ఈ రంగంలో రాణించడానికి ప్రోత్సహించడానికి పాఠశాల కట్టుబడి ఉందని కరస్పాండెంట్ ఎండి ఇస్మాయిల్ పేర్కొన్నారు.

## సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు ఏకగ్రీవం



**చురకలు,విలేఖరి,ముస్తాబాద్,డిసెంబర్ 05 :** తమ పంచాయతీని ఏకగ్రీవం చేసుకుని ఇతర పంచాయతీలకు ఆదర్శంగా నిలిచారు ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండావాసులు.ఈ మేరకు శుక్రవారం సర్పంచ్, వార్డమెంబర్లందరినీ ఏకగ్రీవం చేస్తూ తీర్మానించుకున్నారు.తండా గ్రామపంచాయతీ సర్పంచ్‌గా భూక్య సరిత w/o రవి,కట్ట వేణు ఉపసర్పంచ్‌గా,లకావత్ శ్రీను,నిమ్మల అనిత,రామవత్ సునీత,ధర్మంసోత్ రేఖ,లకావత్ స్వరూప,రాగం దేవయ్య,మూడవత్ మౌనిక వార్డ్ మెంబర్లుగా గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# నగునూరులో అన్నపూర్ణ గోపినీ సర్పంచ్‌గా గెలిపించండి

**-వెలిచాల రాజేందర్ రావు**



**చురకలు విలేఖరి, కరీంనగర్ రూరల్ డిసెంబర్ 05 :** సర్పంచ్ ఎన్నికల్లో నగునూరు గ్రామంలో అన్నపూర్ణ గోపిని సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ రూరల్ మండలం నగునూరు గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్న నర్సింగోజు అన్నపూర్ణ - గోపికి మద్దతుగా వెలిచాల రాజేందర్ రావు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం, రెడ్డి సంఘం ఆత్మీయ సమావేశాల్లో పాల్గొన్నారు.. నగునూరు సర్పంచ్ గా పోటీ చేస్తున్న అన్నపూర్ణ కు ఓటు వేసి గెలిపించాలని రాజేంద్ర రావు కోరారు. మున్నూరు కాపు సంఘం రెడ్డి సంఘం ప్రతినిధులు ముందుకు వచ్చి భారీ మెజారిటీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారికి రాజేందర్రావు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించడం ద్వారా గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని రాజేందర్రావు పేర్కొన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలనీ, అభివృద్ధిని అడ్డుకునే వారిని ఓడించాలని కోరారు. అన్నపూర్ణ గోపిని గెలిపిస్తే నగునూరును అత్యుత్తమ గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దుతామనీ, అందుకు గ్రామ ప్రజలు అవకాశం ఇవ్వాలని రాజేందర్ రావ్ కోరారు.

## హిందు గాళ్లు బొందు గాళ్లు అన్నోళ్లు

# కాలగర్భంలో కలిసిపోయారు

**-హిందూ వ్యతిరేకిగా మారిన సీఎం రేవంత్ రెడ్డికి కూడా అదే గతి పడుతుంది**

**-హిందూ దేవుళ్ళ గురించి హేళనగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డికి ఇతర మతాల గురించి మాట్లాడే దమ్ము ధైర్యం ఉందా..?**

**-ఇతర మతాల మెప్పుకోసం రేవంత్ రెడ్డి పాకులాడుతున్నారు**

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, డిసెంబర్ 05 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయాలే పరమావధిగా జీవిస్తున్నారని , తన రాజకీయ అవసరాల కోసం ఇతర మతాల మెప్పుకోసం హిందూ దేవుళ్లను ద్వేషిస్తూ, హేళనగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి బేషరతుగా హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ వ్యతిరేక వ్యాఖ్యలపై బుధవారం రోజున బిజెపి జిల్లా శాఖ కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో నిరసన కార్యక్రమం చేపట్టింది.. ఇట్టి నిరసన కార్యక్రమంలో పాల్గొన్న గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి కేసీఆర్ హిందువులను చులకన చేసి మాట్లాడారని , హిందుగాళ్లు , బొందు గాళ్ల నీ నాడు కెసిఆర్ చేసిన వ్యాఖ్యలకు కాలమే సమాధానం చెప్పిందన్నారు. కెసిఆర్ చేసిన వ్యాఖ్యలకు హిందూ సమాజం తగిన బుద్ధి చెప్పిందని, నేడు ఆ పార్టీ కాలగర్భంలో కలిసిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కెసిఆర్ బాటలోనే నడుస్తున్నారని , అందుకే హిందూ సమాజం తో పెట్టుకుంటున్నారని ఘాటుగా విమర్శించారు. మూడు కోట్ల దేవతలంటూ .. ఒక్కో దేవుని పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హిందూ ప్రజల మనోభావాలు దెబ్బ తీసేలా ఉన్నాయన్నారు. హిందూ దేవుళ్ళ గురించి వ్యాఖ్యలు చేసినట్టు ఇతర మతాల దేవుళ్ళ గురించి రేవంత్ రెడ్డికి మాట్లాడే దమ్ము ధైర్యం ఉందా అని ఆయన ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి హిందూ ద్వేషిగా మారారన్నారు. హిందూ దేవుళ్ళతో , హిందూ సమాజంతో పెట్టుకుంటున్న రేవంత్ రెడ్డి గత కెసిఆర్ లాగే కాలగర్భంలో కలిసిపోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ప్రోగ్రాం కు ముందు కొత్తపల్లి బిజెపి మండల అధ్యక్షుడు కుంట తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య నేతల సమావేశంలో కూడా గంగాడి కృష్ణారెడ్డి పై వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల రమేష్,వాసాల రమేష్,కళ్లెం వాసుదేవరెడ్డి, గువ్వల శ్రీనివాస్,కటకంలోకేష్, జోన్ ప్రెసిడెంట్,పాదం శివరాజ్, బండారు గాయత్రి,తణుకు సాయి కృష్ణ, అవదుర్తి శ్రీనివాస్ నరహరి లక్ష్మారెడ్డి, ఆవిడల చైతన్య, నాంపల్లి శ్రీనివాస్, ప్రసన్న, యువ క్రాంతి, అక్షయ్, కట్ట రాజు, ప్రసాద్,బోయిన్ శ్రీను,జి రవి,అనిష్,పాశం తిరుపతి,ఆకుల నరేష్, అజయ్, వెంకటేష్,సందీప్, శ్రీధర్,అనిల్,విజయ్, కలికోట మోహన్,నారాయణ, జిత్తు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## షాలేము ప్రార్థన మందిరము ప్రారంభోత్సవం




**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 05 :** వీణవంక మండల కేంద్రంలో క్రైస్తవుల షాలేము ప్రార్థన మందిరం ప్రారంభోత్సవంలో పాల్గొన్న పాస్టర్లు, ఆయా గ్రామాల ప్రజలు. ఈ సందర్భంగా శుక్రవారం ప్రారంభోత్సవంలో భాగంగా ఈ మందిరమును పరిశుద్ధపరచియున్నాను . నాదృష్టియు నా మనస్సును ఎల్లప్పుడు అక్కడ ఉండును అని బైబిల్లోని వాక్యాలను ,పాటలు ,వాక్యము బోధించి ప్రార్థన మందిరంను దైవజనులు కే ఎం శ్యాంసన్ హెబ్రోను హైదరాబాద్ వారు ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక పాస్టర్ జోనాతాన్ రూతు ప్రసాద్, షాలోము ప్రసాద్ బేతేల్,స్థానిక సంఘపెద్దలు పులాల రవీందర్,ఉయ్యాల సదానందం,వోరేం ప్రవీణ్,కనకం రాజకుమార్,శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకురాలిగా అవకాశం ఇవ్వండి.. మీ సేవకురాలిగా పనిచేస్తా

**-వెంకటాపూర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వినీల**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట డిసెంబర్ 05 :** ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ సర్పంచ్ అభ్యర్థినిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన రుద్రోజు వినీల రెండో నామినేషన్ పత్రాన్ని ఇవాళ దాఖలు చేసి మాట్లాడారు. సర్పంచ్‌గా అవకాశం కల్పిస్తే గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున వచ్చే నిధులను గ్రామానికి తీసుకువచ్చి అభివృద్ధి పథంలో నడిపిస్తానని పేర్కొన్నారు. పాలకురాలిగా గెలిపిస్తే సేవకురాలిగా పనిచేస్తానని అన్నారు. ఈ అవకాశం గ్రామస్తులు కల్పించాలని కోరారు.

# ఎన్నికల సమయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**-గ్రామ పంచాయతీ ఎన్నికలలో పటిష్ట బందోబస్తు : పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, కమాన్‌పూర్ డిసెంబర్ 5 :** నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పెద్దపెల్లి డీసీపీ బి రామ్ రెడ్డి అన్నారు. ఈనెల 11న కమాన్ పూర్ మండలంలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకునేలా పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ముందస్తు భద్రత చర్యలలో భాగంగా కమాన్ పూర్ పోలీస్ ఎస్సై కొట్టే ప్రసాద్ ఆధ్వర్యంలో పెంచికల పేట, జూలపల్లి, రొంపి కుంట, గుండారం,గ్రామాలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎన్నికల కోడ్) పై అవగాహన కార్యక్రమం ఈ కార్యక్రమాన్ని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్, సిబ్బంది తో కలిసి గ్రామాల వారీగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డిసిపి బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలు, అభ్యర్థులు, పార్టీ ప్రతినిధులకు యువత కు ప్రత్యేకంగా ఎన్నికల నిబంధనలు, మార్గదర్శకాలు వివరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీసీపీ బి రామ్ రెడ్డి మాట్లాడుతూ.... ఎన్నికల సందర్భంగా ఎటువంటి ఆరోపణలకు, గొడవలకు, అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ఎన్నికలు జరగాలని దానికి అందరూ పోలీస్ వారికీ సహకరించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అమలు చేస్తూ, ప్రచారాలు సమయంలో, పోలింగ్ ను ముందురోజు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. పెద్దపల్లి జోన్ పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీల వాటి ఎన్నికల షెడ్యూల్ ప్రకారం పటిష్టమైన బందోబస్తులు నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల సమయంలో పాటించాల్సిన నిబంధనలు, నిషేధిత చర్యలు,డబ్బు/మద్యం పంపిణీ, బెదిరింపులు,పోలింగ్ బూత్‌ల వద్ద ప్రభావం చూపే చర్యలు,సామాజిక మాధ్యమాల దుర్వినియోగం వంటి అంశాలపై స్పష్టమైన సూచనలు చేశారు. ఎలాంటి అక్రమ చట్ట వ్యతిరేక మైన, ఎన్నికల ఉల్లాంఘన చర్యలు జరిగిన వెంటనే డయాల్ 100, స్థానిక పోలీస్ కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు కోరారు. ఎవ్వరు కూడా చట్టాన్ని చేతిలోకి తీసుకుని దాడులకు గొడవలకు పాల్పడడం చేయకూడదు అన్నారు. అభ్యర్థులు, మద్దతుదారులు శాంతి భద్రతలను కాపాడుతూ ఎన్నికల చట్టాలను గౌరవించాలి అని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో అల్లర్లు, హింసాత్మక చర్యలు, ప్రతిష్టాభంగ ప్రచారాలు చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఇతరుల మనోభావాలను దెబ్బ తీసేలా సోషల్ మీడియాలో ప్రసారం చేస్తే కేసులు నమోదు చేస్తామని, సోషల్ మీడియా ద్వారా హానికరమైన ఉద్రిక్తతలకు దారి తీసే పోస్టులు షేర్ చేసిన కూడా బాధ్యులపై చర్యలు తప్పమన్నారు. రాత్రి వేళలో గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించవద్దని.. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపు కోవాలని సూచించారు. డీసీపీ వెంట గోదావరిఖని ఏసీపీ మడత. రమేష్, గోదావరిఖని టు టౌన్ సిఐ, నక్క ప్రసాదరావు, కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్తదితరులు పాల్గొన్నారు.

# ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కన్వీనర్‌గా అంబటి జోజి రెడ్డి ఎన్నిక




**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 5 :** ఆల్ ఇండియా పాడ్వర్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా కరీంనగర్ జిల్లాకు చెందిన అంబటి జోజి రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్ తెలిపారు.శుక్ర వారం రోజు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలోఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలియజేశారు.సమావేశం అనంతరం మీడియాతో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం,సంస్థాగత విస్తరణ, మరియు రాబోయే రాజకీయ పరిస్థితులకు పార్టీ సిద్ధతపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చ జరిగింది అని తెలియజేశారు.ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కార్యకలాపాలను మరింత ప్రజలకు చేరువ చేయడానికి,సభ్యత్వాన్ని విస్తరించడానికి మరియు శక్తివంతమైన ప్రాతిపదికను ఏర్పరచడానికి పలు ముఖ్యమైన తీర్మానాలను రాష్ట్ర కమిటీ ఆమోదించారు. ముఖ్యంగా సభ్యత్వ పునరుద్ధరణ,లెవీ వసూలు కార్యక్రమం ప్రారంభం పార్టీ సిద్ధాంతాలపై నిబద్ధతతో పని చేసే మన్నించిన క్యాడర్ నిర్మాణం అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని,సభ్యుల నుండి సభ్యత్వ పునరుద్ధరణ మరియు లెవీ వసూలు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలనే నిర్ణయం తీసుకున్నారు.ప్రతి జిల్లా, మండల స్థాయిలో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి,ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు మార్గదర్శకాలు రూపొందించబడనున్నాయి అని అన్నారు.పార్టీ సిద్ధాంతం, చరిత్ర,ఉద్యమ పరంపర, ప్రజా సమస్యలపై అధ్యయనం,ఉద్యమ నైపుణ్యాలు,నాయకత్వ నైపుణ్యాలు వంటి అంశాల్లో పార్టీ నాయకులకు శిక్షణ ఇవ్వడానికి 2026 జనవరి 31లోపు రాష్ట్రస్థాయి పార్టీ పాఠశాల నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారు.ఈ శిక్షణా శిబిరం ద్వారా కొత్త క్యాడర్‌కు దిశానిర్దేశం,పాత క్యాడర్‌కు పురోగతి స్ఫూర్తిని అందించడం లక్ష్యంగా పని చెయ్యాలి అని అన్నారు.సభ్యత్వ నమోదు మరియు పునరుద్ధరణ కార్యక్రమం పూర్తయిన అనంతరం, పార్టీ యొక్క తదుపరి కార్యాచరణ, సంస్థాగత విస్తరణ,నాయకత్వ బలపరిచే వ్యూహాలు,ఎన్నికల ప్రణాళిక వంటి అంశాలపై చర్చించడానికి ప్రత్యేక రాష్ట్ర సమావేశం నిర్వహించాలనే ముఖ్య తీర్మానం ఆమోదించబడింది అని అన్నారు.ప్రస్తుత రాష్ట్ర కమిటీ ఈ మొత్తం కార్యక్రమాలను పర్యవేక్షించ నుంది సభ్యత్వ నమోదు నుంచి పార్టీ పాఠశాల నిర్వహణ వరకు,అన్ని సంస్థాగత చర్యలు సమన్వయం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర కన్వీనర్‌గా కామ్రేడ్ జోజి రెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నారు.జిల్లాల మధ్య సమన్వయం,కార్యాచరణ వేగవంతం,పార్టీ సందేశాన్ని ప్రజలకు చేరవేయడం వంటి అంశాలు ఆయన పర్యవేక్షణలో కొనసాగుతాయి అని దేవరాజన్ తెలిపారు.సమావేశం ముగింపులో,ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్రంలోని సామాజిక,ఆర్థిక,రాజకీయ సమస్యలపై పోరాటాన్ని మరింత బలపరచాలని, ప్రజా సమస్యల కోసం శక్తివంతమైన ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా నిలవాలని అని అన్నారు.మరియు తెలంగాణ రాష్ట్ర కన్వీనర్‌గా ఎన్నికైన అంబటి జోజి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సభ్యత్వం శ్రీకరణ పార్టీ నిర్మాణానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన నిరంతరం పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని నా నియమాకానికి సహకరించిన ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ కమిటీ సభ్యులకు ,రాష్ట్ర కమిటీ మరియు జిల్లా కమిటీలకు పేరుపేరు కృతజ్ఞతలు తెలిపారు.

# బావుపేటను బంగారు బాట పట్టిస్తాం

**-గ్రామాన్ని దత్తత తీసుకుంటా**

**-పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



**చురకలు విలేఖరి,కరీంనగర్, డిసెంబర్, 05 :** పారిశ్రామిక ప్రాంతానికి కేంద్ర బిందువైన బావుపేట గ్రామాన్ని ఇకపై బంగారు బాట పట్టిస్తామని గ్రామస్తులు దోపిడీ వ్యవస్థకు చమర గీతం పాడాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పిలుపునిచ్చారు. గ్రానైట్ పరిశ్రమల పరంగా వనరుల పరంగా అనేక మందికి ప్రయోజనం కలిగించే విధంగా బావుపేట గ్రామం ఉందని, కానీ ఆ ఫలాలు మాత్రం ప్రజలకు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అవినీతి రహిత పాలన స్వచ్ఛమైన పాలన అందించేందుకు సర్పంచ్ అభ్యర్థి దీకొండ రవీందర్ ను గ్రామస్తులు భారీ మెజార్టీతో గెలిపించాలని రాజేంద్రరావు కోరారు.శుక్రవారం గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బావుపేట గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్న దీకొండ రవీందర్ కు మద్దతుగా.. కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించి ప్రచారం నిర్వహించారు. అంతకుముందు రాజేంద్రరావుకు మహిళలు గ్రామస్తులు పూలదండలు వేసి మంగళ హారతులు డప్పు చప్పులతో అపూర్వ స్వాగతం పలికారు. తర్వాత రాజేందర్ రావు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. స్వచ్ఛమైన పాలన అందించేందుకు దీకొండ రవీందర్ కు గ్రామస్తులంతా ఓటు వేసి గెలిపించాలని కోరారు. వృద్ధులు మహిళలు గ్రామస్తులను ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించారు రాజేందర్ రావు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాజేంద్రరావు మాట్లాడుతూ తన తండ్రి వెలిచాల జగపతిరావు కరీంనగర్ ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో బావుపేటను అన్ని రంగాల్లో తీర్చిదిద్దారని పేర్కొన్నారు. బావుపేట గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని కొందరు మచ్చ తెచ్చే పనులు చేపడుతున్నారని విమర్శించారు. బావుపేట గ్రామాన్ని పారిశ్రామికపరంగా ఎంతో అభివృద్ధి చేస్తామని గ్రామంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. కొంతమంది బావుపేట గ్రామాన్ని గుప్పిట్లో ఉంచుకొని కోట్లాది రూపాయల అక్రమంగా అర్జిస్తున్నారని ఆరోపించారు. గ్రామస్తులకు చెందాల్సిన ఫలాలను వారి గుప్పెట్లో పెట్టుకొని ఆటలాడుతున్నారని ఇకపై వారి ఆటలకు గ్రామస్తులు చమర గీతం పాడాలని కోరారు. గ్రామ ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతూ అక్రమాలకు పాల్పడుతూ దోపిడీ వ్యవస్థను ఏర్పరచుకొని కోట్లాది రూపాయలు దండుకుంటున్నారని మండిపడ్డారు. అక్రమార్కుల భరతం పట్టాలంటే.. దోపిడి వ్యవస్థకు అడ్డుకట్ట వేయాలంటే స్వచ్ఛమైన అవినీతిరహితమైన పాలన అందించేందుకు మీ ముందుకు వచ్చిన దీకొండ రవీందర్ ను గ్రామస్తులు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఆయనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రవీందర్ గెలుపుతో బావు పేట గ్రామాన్ని బంగారు బాట పట్టిస్తామని తాను పూచి ఇస్తున్నానని తాను ముందుండి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి అయ్యేలా చూస్తానని రాజేందర్ రావు హామీ ఇచ్చారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నానని తెలిపారు. ప్రజలే తన కుటుంబమని ఏ ఆపద వచ్చినా ముందుంటానని రాజేంద్రరావు పేర్కొన్నారు. దీకొండ రవీందర్ ను గ్రామస్తులు సర్పంచ్ గా గెలిపించాలని కోరారు. బావుపేట గ్రామాన్ని దత్తత తీసుకొని అవినీతి రహిత పాలన అందిస్తానని వెల్లడించారు.. గత పాలకులు బావుపేట ను జేబు సంస్థ గా మార్చారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి దీకొండ రవీందరు పలువురు కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాయి ఈశ్వరా చారికి బీసీ జేఏసీ ఘన నివాళి



**చురకలు విలేకరి ఎండపల్లి డిసెంబర్ 05 :** తెలంగాణ రాష్ట్ర బీసీ బిడ్డల కోసం అసువులు బాసిన సాయి ఈశ్వరా చారికి ఎండపల్లి మండల బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామ జగిత్యాల మూల మలుపు వద్ద బీసీ జేఏసీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. మండల బీసీ జేఏసీ కన్వీనర్, గౌరవాధ్యక్షుడు, ముఖ్య సలహాదారులు సీపెల్లి శంకరా చారి, కొమ్ము రాంబాబు యాదవ్, అల్లె వెంకటేష్ యాదవ్, పాతగూడూరు కు చెందిన మేడిపల్లి రామాంజనేయులు, కోయెడ రజనికాంత్, కోయెడ శ్రీకాంత్, రజనీకాంత్ లు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్స్ పై అవగాహన సదస్సు




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 05 :** విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, ఫేస్ బుక్, వాట్సాప్, ట్విట్టర్ మొదలగు వాటిపట్ల జాగ్రత్తలు తీసుకోవాలి అని ఏదైనా సమస్యలు ఏర్పడినప్పుడు 1930కి కాల్ చేయాలని 'ప్రాడ్కు పులిస్టాఫ్' పెట్టాలని సైబర్ సెల్ ఇంచార్జ్ ఆర్.ఎస్.ఐ జునైద్ గారు అన్నారు.తేదీ 05-12-2025 రోజున మధ్యాహ్నం 12.00లకు ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో " సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ క్రైమ్ పోస్టర్లు ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేయించారు.ఎల్లారెడ్డిపేట సబ్ ఇన్స్పెక్టర్ రాహుల్ రెడ్డి మాట్లాడుతూ అనవసర కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని , తెలియనివారికి ఓటిపిలు చెప్పవద్దని, అపరిచితుల పట్ల జాగ్రత్త వహించాలి అన్నారు. విద్యార్థులు సన్మార్గంలో చక్కగా చదివి ఉన్నతంగా రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఇంచార్జీ జునైద్ , ఎల్లారెడ్డిపేట సబ్ ఇన్స్పెక్టర్ రాహుల్ రెడ్డి , కళాశాల ఇంచార్జీ వాసరవేణి పర్శరాములు, అధ్యాపకులు బుట్ట కవిత, జాతోతు శ్రీనివాస్, వెల్దండి సౌమ్య, బోధనేతర సిబ్బంది విమల్ కుమార్, ఎం.డి తాజోద్దిన్, షాహిన సుల్తానా, కానిస్టేబుల్స్ అభిషేక్ , విజయ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను అభినందించిన ప్రణవ్



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ డిసెంబర్ 5 :** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కరీంనగర్లో జరిగిన ఈ కార్యక్రమానికి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులతో హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్,విప్ ఆది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ తదితరులు హాజరయ్యారు.జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన మేడిపల్లి సత్యంను ప్రణవ్ అభినందించారు. ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సత్యం నాయకత్వంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయ దుందుభి మోగిస్తుందని అన్నారు. కార్యకర్తలే పార్టీకి ప్రాణమని, ఎన్ని అవాంతరాలు ఎదురైనా పార్టీని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు మంచి అవకాశాలు వస్తాయని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గత ప్రభుత్వం అమలు చేయలేని ఎన్నో కార్యక్రమాలు ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో పూర్వ కరీంనగర్ జిల్లాలో బలమైన శక్తిగా కాంగ్రెస్ పార్టీ మారిందన్నారు. ఈ కార్యక్రమంలో సందమల్ల నరేష్, చందమల్ల బాబు, దేశం కోటి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు, విద్యార్థులకు ప్రత్యేక దంత వైద్య క్యాంపులు

**-క్యాంపుల నిర్వహణకు ప్రణాళిక రూపొందించాలి**

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, డిసెంబర్ 05 :** జిల్లాలోని పారిశుద్ధ్య కార్మికులు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక దంత వైద్య క్యాంపుల ద్వారా ఉచిత వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రభుత్వ దంత వైద్యుల బృందాన్ని ఆదేశించారు.ఇందుకు అవసరమైన ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్ లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి దంత వైద్యులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ కార్పొరేషన్,జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లోని పారిశుద్ధ్య కార్మికులు, మల్టీ పర్పస్ వర్కర్లకు ప్రత్యేక క్యాంపు ద్వారా ఉచిత దంత వైద్య పరీక్షలు చేయాలని అన్నారు.కస్తూరిబా గాంధీ విద్యాలయాలు,మోడల్ స్కూల్,ప్రభుత్వ ప్రాథమిక,ఉన్నత పాఠశాలలు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులందరికీ దశలవారీగా దంత వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.దంత సమస్యలు ఎక్కువగా ఉన్న వారిని గుర్తించి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తదుపరి చికిత్స అందజేయాలని అన్నారు. ఇందుకోసం ఒక ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. క్యాంపుల నిర్వహణ, చికిత్స కోసం అవసరమైన దంత వైద్య సిబ్బందిని జిల్లాలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల నుండి డిప్యూటేషన్ ద్వారా వినియోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ దంత వైద్యులు అందించిన సేవల ప్రగతి నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. సమావేశంలో ప్రభుత్వ దంత వైద్య అధికారులు రవి ప్రవీణ్ రెడ్డి, రణదీప్, ప్రవీణ్, రాజు, సతీష్ పాల్గొన్నారు.

# రేకుర్తిలో భూముల కబ్జాపై సమగ్ర విచారణ జరిపించాలి

**మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్**



**చురకలు ప్రతినిధి,కరీంనగర్ డిసెంబర్ 5 :** నగర శివారులోని రేకుర్తిలో ప్రభుత్వ భూమిలే టార్గెట్ గా జరుగుతున్న ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రభుత్వ భూములను కబ్జా కోరల నుండి కాపాడాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్, శుక్రవారం జిల్లా కలెక్టర్కు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. రేకుర్తిలో 55 సర్వే నెంబరు భూములు కబ్జాకు అనుకూలంగా ఉండడంతో గతంలో ప్రభుత్వ అండ చూసుకొని కొందరు నాయకులు కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారు దీంతో స్థానికులు ఆందోళన చేపట్టడంతో సంబంధిత అధికారులు ఆక్రమణలు అడ్డుకొని కొన్ని నిర్మాణాలు కూల్చేశారని గుర్తు చేశారు ప్రభుత్వ భూముల ఆక్రమణలను అరికట్టాల్సిన అధికారులు ప్రభుత్వ భూములు ఆక్రమణలు జరుగుతుండగా అటువైపు కన్నెత్తి చూడకపోవడం సరికాదన్నారు అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వంలో దారుణం అన్నారు ఇదే అతడుగా అక్రమార్కులు రెచ్చిపోతూ భూకబ్జాలకు పాల్పడుతున్నారు ఆరోపించారు గతంలో అక్రమంగా తీసుకున్న ఇంటి నెంబర్లను చూపిస్తూ అధికారులను ప్రభుత్వాన్ని పక్కదారి పట్టిస్తూ కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు మింగుతున్నారని తద్వారా కోట్లాది రూపాయలను సొమ్ము చేసుకుంటున్నారని విమర్శించారు ప్రభుత్వ భూమిని ఆక్రమించాలని ప్లాన్ చేస్తున్న అక్రమార్కులు ముందుగా ప్రభుత్వ భూమిలో దేవుడు విగ్రహాలను ప్రతిష్టిస్తూ ప్రభుత్వం ప్రజల దృష్టిని మరలిస్తున్నారని విమర్శించారు స్థానికులు అట్టి భూమిలో గుడి కడుతున్నారని భ్రమలో ఉంటే ఉండిపోతున్నారని దేవుడి పేరుతో అక్రమార్కులు ప్రభుత్వ భూములను ఆసరాగా చేసుకొని కబ్జాలకు పాల్పడుతున్నారని కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని కొల్లగొడుతున్నారని దుయ్యబట్టారు ఎంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి కబ్జాకు గురైన 55 సర్వేనెంబర్ లోని భూమితో పాటు మరిన్ని ప్రభుత్వ భూములను కబ్జా రాయుళ్ల నుండి కాపాడాలని ప్రభుత్వ భూములను రక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారిన కబ్జా కోరల వక్రబుద్ధి మారలేదని ప్రభుత్వం పోయిన ఇంకా ప్రభుత్వంలోనే ఉన్నామనే భ్రమలో ఉండిపోయి కబ్జాలకు పాల్పడటం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వ భూములను రక్షించకుంటే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడదామని హెచ్చరించారు. కొందరు రెవెన్యూ అధికారులు సదరు భూకబ్జా రాయులతో మిలాఖాతాకబ్జాల పర్వానికి తెరలేపుతూ అక్రమార్కులతో కలిసి డబ్బులు సొమ్ము చేసుకుంటున్నా అనుమానాలకు బలం చేకూరుస్తున్నాయన్నారు. గతంలో ఇదే 55సర్వే నెంబరులో ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయని అప్పటి జిల్లా కలెక్టర్కు భారతీయ జనతా పార్టీ పక్షాన వినతి పత్రం అందించినట్లు రమేష్ తెలిపారు.

# డబ్బుల బ్యాగును దొంగిలించిన నిందితుడు అరెస్ట్,రిమాండ్

**-నిందుతుని వద్ద 3,92,500/-రూపాయలు స్వాధీనం**

**-వివరాలు వెల్లడించిన సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి**



**చురకలు విలేఖరి,సిరిసిల్ల, డిసెంబర్, 05 :** వేములవాడకు చెందిన నార్ల శ్రీనివాస్ హైదరాబాదులోని హోల్‌సేల్ దుకాణాలకు చెల్లించాల్సిన 3,97,500/- రూ. నగదుతో పాటు తన ఆధార్ కార్డు, పాన్ కార్డు, హెల్త్ కార్డు, ప్రెస్ అక్రిడేషన్ కార్డు, బస్ పాస్, రెండు చెక్కులు ఉన్న పర్సును క్యాష్ బ్యాగ్‌లో ఉంచుకొని డిసెంబర్ 3న ఉదయం 11:40 గంటలకు వేములవాడ బస్టాండ్ వద్ద బస్సులో ఎక్కారు. లాస్ట్ సీట్ కింద బ్యాగ్ ఉంచి కూర్చున్న ఆయన కొద్దిసేపటికి ముందు సీటుకు మారి కూర్చొన్నారు.అందాదా 12:15 గంటలకు తంగళ్ళపల్లి వద్దకు చేరుకునే సరికి వెనుక సీటుకు వెళ్లి చూసినప్పుడు బ్యాగ్ కనిపించకపోవడంతో కండక్టర్‌ను విచారించగా, సిరిసిల్ల వద్ద ఒక వ్యక్తి బస్సు దిగినట్లు చెప్పాగా, శ్రీనివాస్ సిరిసిల్ల పట్టణ పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసుకొని పోలీస్ సిబ్బంది వెంటనే రెండు ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి వేములవాడ నుండి సిరిసిల్ల వరకు ఉన్న అన్ని సిసి టివి ఫుటేజీల ఆధారంగా నిందితుడిని వేములవాడ మండలం రుద్రారం గ్రామానికి చెందిన బండారి బాలరాజుగా గుర్తించి ఈరోజు అదుపులోకి తీసుకుని విచారించగా నిందితుడు తాను వేములవాడలోనే సిద్దిపేట్ బస్సులో ఎక్కి వెనుక సీటులో కూర్చున్నట్లు, పిర్యాది తన పక్కనే బ్యాగ్‌ను సీట్ కింద పెట్టినట్లు గమనించి అవకాశం దొరికినప్పుడు బ్యాగ్‌లో ఉన్న డబ్బులను చూసి దొంగతనం చేయాలని భావించి, సిద్దిపేట టికెట్ తీసుకున్నప్పటికీ చంద్రంపేట్ వద్ద దిగానని ఒప్పుకున్నాడు.పోలీసులు నిందితుడి వద్ద నుండి మొత్తం నగదును రికవరీ చేసి, నిందితుడిని రిమాండ్‌కు తరలించడం జరిగింది డీఎస్పీ తెలిపారు.బస్సులలో ప్రయాణించేటప్పుడు చుట్టూ ప్రక్కల ఉన్న వారిని గమనించి విలువైన వస్తువులు, నగలు మరియు డబ్బులు ఉన్న బ్యాగులను వారి యొక్క చేతిలోనే పట్టుకొని జాగ్రత్తగా ఉండాలని, ఇతరులు ఏమైనా తును బండారాలు గని వాటర్ గాని ఇస్తే తీసుకోకూడదని తెలిపినారు. చాకచక్యంగా వ్యవహరించి కేసును ఛేదించిన పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ, సిబ్బంది శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, నాగరాజు, రావికుమార్ లను డీఎస్పీ అభినందించారు.

## నామినేషన్ కేంద్రాన్ని

# పరిశీలించిన అదనపు ఎస్పీ



**చురకలు విలేకరి, గొల్లపల్లి, డిసెంబర్ 5 :** మూడవ విడత సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా గొల్లపల్లి మండలంలోని గుంజపడుగు, చిలువకోడూర్,ఇబ్రహీంనగర్ గ్రామంలోని సర్పంచ్ ఎన్నికల అభ్యర్థుల నామినేషన్ కేంద్రాన్ని శుక్రవారం జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి సందర్శించి, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.నామినేషన్ కేంద్రాల వద్ద ఉన్న పోలీసు సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం 100 మీటర్ల పరిధి నిబంధనలను అనులు చేయాలని నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతి లేకుండా వ్యక్తులను సంపవద్దన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు కృష్ణ సాగర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## పెగడపల్లి మండలంలో ముగిసిన

# మూడో విడత ఎన్నికల నామినేషన్లు



**చురకలు విలేఖరి,పెగడపల్లి, డిసెంబర్ 05 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు, 216 వార్డ్ మెంబర్లకు మూడో విడతలో ఎన్నికలు నిర్వహించనుండగా,శుక్రవారంతో మూడో విడత నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. నామినేషన్ల పత్రాల దాఖలులో ఆశావహుల సందడి నెలకొంది. పెగడపల్లి మండల పరిధిలోని ఎనిమిది క్లస్టర్ నామినేషన్ కేంద్రాలలో శుక్రవారం 115 మంది అభ్యర్థులు సర్పంచి పదవి కొరకు నామినేషన్ దాఖలు చేసినట్లు, 338 మంది అభ్యర్థులు వార్డ్ మెంబర్ పదవుల కొరకు నామినేషన్ పత్రాలు దాఖలు చేసినట్లు పెగడపల్లి ఎంపీడీఓ ప్రేమ్ సాగర్ శుక్రవారం సాయంత్రం తెలిపారు. 23 గ్రామ పంచాయతీలకు గాను బుధవారం, గురువారం, శుక్రవారం అనగా మూడు రోజులతో కలిపి సర్పంచ్ స్థానాలకు 196 నామినేషన్లు, వార్డ్ మెంబర్ స్థానాలకు 551 నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీఓ తెలిపారు.

